ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముఖ్యమంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ - అద్దె వాహనములు సమకూర్చిన తెన్నేటి ట్రావెల్స్ కు ఏప్రిల్, 2019 నెలకు అయిన ఖర్చు రూ.3,25,182/- (మూడు లక్షల ఇరవై ఐదు వేల నూట ఎనభై రెండు రూపాయలు) ను మంజూరు చేయుట – జారీ.

--- ---

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:1149, తేదీ:24-05-2019.

క్రింది వాటిని **పరిశీలించండి:-**

1. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 970/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2019/05-4, తేది:20-5-2019
2. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 970/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2019/05-4, తేది:20-5-2019.

***

ఉత్తర్వు:

పై సూచిక 1 మరియు 2 లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం వారు ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారులకు తెన్నేటి ట్రావెల్స్ ఏప్రిల్, 2019 నెలలో సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.3,25,182/- (మూడు లక్షల ఇరవై ఐదు వేల నూట ఎనభై రెండు రూపాయలు) బిల్లులను పంపిస్తూ వాటికి నగదు జమచేయమని కోరినారు.

2. ప్రభుత్వము పై సూచిక 1 మరియు 2 లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం వారు పంపిన ప్రతిపాదనలను పరిశీలించి ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారులకు ఏప్రిల్, 2019 నెలలో తెన్నేటి ట్రావెల్స్ సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.3,25,182/- (మూడు లక్షల ఇరవై ఐదు వేల నూట ఎనభై రెండు రూపాయలు) "2052- సెక్రటేరియట్ సాధారణ సర్వీసులు - ఎం హెచ్ -090- సచివాలయం - ఎస్ హెచ్ (05) – మంత్రి వర్యులకు కేటాయించిన వ్యక్తిగత సిబ్బందికి – 130 – ఆఫీస్ ఖర్చులు - 134 – ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుట, నుండి మంజూరు చేయుచు ఉత్తర్వులు జారీ చేయడమైనది

3. పై పేరా 2 లో మంజూరు చేసిన నగదును తెన్నేటి ట్రావెల్స్ కు పంపిణీ చేయు వివరాలు క్రింద తెలియచేయడమైనది.

వరుస సంఖ్య	ఏజెన్సీ	మంజూరు చేసిన నగదు	బ్యాంకు ఖాతా సంఖ్య	ఐ ఎఫ్ ఎస్ సి కోడ్	పాన్ సంఖ్య
అ	తెన్నేటి ట్రావెల్స్, విజయవాడ	3,25,182=00	కరెంటు ఖాతా సంఖ్య 1441135000005024, కరూర్ వైశ్య బ్యాంకు, బందర్ రోడ్ బ్రాంచ్, విజయవాడ	KVBL 0001441	ACYPT 3335R.
	మొత్తము	3,25,182=00			

(త్రిప్పి చూడుము)

4. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ వారు పైన మంజూరు చేసిన నగదును సంబంధిత ఏజెన్సీ బ్యాంకు ఖాతాకు జమ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి
సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ (అసలు బిల్లుల తో)
డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి
ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంజనేయ టవర్స్, ఇబ్రహీంపట్నం, విజయవాడ.
తెన్నేటి ట్రావెల్స్, విజయవాడ

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).